శుక్రవారం 28 జూన్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## దంచికొట్టిన వాన.. మరో ఐదు రోజులు ఇట్లనే ఉంటదట..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27: ఉక్కపోతతో సతమతమవుతోన్న నగర జనానికి వరుణుడు కాస్త ఉపశమనం కలిగించాడు. గురువారం సాయంత్రం నగరంలో పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. అంబర్ పేట, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, చార్మినార్, సోమాజిగూడ, ఖైరతాబాద్, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, హయత్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట్, తార్నాకలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అదేవిధంగా మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడి వర్షం కురిసింది. రోడ్లపై వాహనదారులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా...రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. శుక్రవారం కూడా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. వరుసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.





ఆగస్టు కాదు అంతకన్నా ముందే .. రైతు రుణమాఫీపై భట్టి 2



చాయ్ పెట్టనందుకు కోడలును చంపేసిన అత్త.... అత్తాపూర్ లో దారుణం 2



స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు.. సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం 3



వికసిత్ భారత్‌కు ప్రజలు మద్దతు ఇచ్చారు.. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన: రాష్ట్రపతి 3

### సీఎం రేవంత్ నోట

## కేబినెట్ విస్తరణ ముచ్చటే లేదన్న మాట

### షాక్‌లో ముదురు నేతలు..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 27: తెలంగాణ ప్రస్తుతానికి మంత్రిమండలిలో ఖాళీలు లేవని తేల్చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఢిల్లీలో అధినాయకత్వంతో మంత్రివర్గ విస్తరణ ముచ్చటే లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలపై కూడా రేవంత్ తన స్టైల్‌లో రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీని ఏదోలా నాశనం చేయాలని చాలా మంది చూస్తున్నారని ఆరోపించారు. మూడు రోజులుగా ఢిల్లీలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ, కేసీఆర్ కలిసి కుట్రలు చేశారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంగా ఎంపీ ఎన్నికల్లో ఒకరికొకరు సహకరించుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఏదో ఒకటి జరిగితే వేడుక చూద్దామని చాలా మంది అనుకుంటున్నారని విమర్శించారు.

పీసీసీ, సీఎం పదవిని సమన్వయం చేయడంలో నేతలతో కొంత కమ్యూనికేషన్ గ్యాప్ వచ్చిందని అన్నారు రేవంత్. అందుకే ఈ మధ్య కాలంలో కొన్ని అనుకోని ఘటనలు జరిగినట్టు వివరించారు. అలాంటి వాటిలో జీవన్ రెడ్డి ఇష్యూ కూడా ఉందన్నారు. సమస్య గుర్తించిన వెంటనే జీవన్ రెడ్డికి కీలక నేతలు ఫోన్ చేశారని విషయాన్ని వివరించారని తెలిపారు రేవంత్. జీవన్ రెడ్డి అనుభవాన్ని విధేయతను ఎలా ఉపయోగించుకోవాలో కాంగ్రెస్ అధినాయకత్వానికి బాగా తెలుసని అన్నారు. ఆయన గౌరవానికి ఎక్కడా భంగం కలిగే పరిస్థితి ఉండదని అన్నారు. సీనియర్లు ఎవరికీ అలాంటి భావన అవసరం లేదని సూచించారు.

మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను కూడా రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. దీనిపై ఇంత వరకు అధిష్ఠానంతో చర్చించలేదని చెప్పుకొచ్చారు. అసలు మంత్రివర్గంలో ఖాళీలు లేవని తేల్చి చెప్పేశారు. ఇప్పుడు అన్ని శాఖలకు సమర్థమంతమైన మంత్రులు ఉన్నారని పేర్కొన్నారు. వాళ్లంతా ప్రజల కోసం భాగా పని చేస్తున్నారని అన్నారు.

పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడానికి పని చేశానని గుర్తు చేశారు రేవంత్. జులై 7తో తన అధ్యక్షపదవీ కాలం ముగుస్తుందని వెల్లడించారు. తన హయంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కూడా మెరుగైన ఫలితాలు వచ్చేలా పార్టీని నడిపించినట్టు అభిప్రాయపడ్డారు.



## మూసారంబాగ్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో స్పీడ్ పెంచాలి

### అధికారులకు ఎమ్మెల్యే కాలేరు ఆదేశం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** మూసారాంబాగ్ వద్ద రూ.53 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తోన్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో స్పీడు పెంచాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అధికారులతో కలసి బ్రిడ్జ్ నిర్మాణ పనులను పరిశీలించారు. బ్రిడ్జ్ నిర్మాణం పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పలు సూచనలు చేసి వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ , జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేశ్, డీఈ రేణుక , ఏఈ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది



### నాకు సీఎం పదవి అనేది పెద్ద ముచ్చట కాదు: కేసీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన.. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘటించారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్రలోకి వెళితే అర్థమౌద్ధి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. "పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది" అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు" అని కేసీఆర్ వివరించారు. ఆందోళన వద్దు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని, అయినా ఎటువంటి ఆందోళన చెందవద్దని నేతలు, కార్యకర్తలకు కేసీఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రోజు రోజుకూ దిగజారుతోందని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నిచ్చెన మెట్లు ఎక్కేది పోయి మొదటి దశలోనే మెట్లు దిగజారుకుంటూ వస్తోందని కేసీఆర్ పేర్కొన్నారు.

పార్టీ నాయకులను సృష్టిస్తుందని నాయకులు పార్టీలోకి వచ్చి పోతుంటారన్న ఆయన, కొంతమంది నాయకులు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎటువంటి తేడా రాదని కేసీఆర్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్?కు బుల్లెట్ల వంటి కార్యకర్తలు ఉన్నారని, వారినే నాయకులుగా తీర్చిదిద్దుకుందామని చెప్పారు. బీఆర్ఎస్? ఫార్టీ బీఫాం ఇచ్చి అవకాశం ఇస్తే ఎవరైనా సిపాయులుగా తయారవుతారని కేసీఆర్ అన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రెస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బీఆర్ఎస్?ను ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఓమ్నీ వ్యాన్ నడిపిన మాజీ సీఎం కేసీఆర్ ..

**సారు మళ్లీ కారు నడుపుతున్నారంటూ కామెంట్స్**



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గురువారం పాత ఓమ్నీ వాహనాన్ని నడిపారు. కాలి ఆపరేషన్ తర్వాత ఆయన కర్ర సాయం లేకుండా నడుస్తున్నారు. ఈ క్రమంలో మ్యానువల్ కారు నడపాలని డాక్టర్లు కేసీఆర్‌కు సూచించారు. దీంతో కేసీఆర్ స్వయంగా ఓమ్నీ వాహనాన్ని నడిపారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే, 'సారు మళ్లీ కారు నడుపుతున్నారు' అంటూ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా, గతేడాది డిసెంబర్ 8న అర్ధరాత్రి తన నివాసంలో కేసీఆర్ కాలు జారిపడ్డారు. ప్రమాదానికి గురైన తర్వాత కేసీఆర్‌కు వైద్యులు తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. అనంతరం వైద్యులు కేసీఆర్‌ను వాకర్ సాయంతో నడిపించారు. డిశ్చార్జి తర్వాత కూడా ఆయన వైద్యుల సూచన మేరకు చాలా రోజులు ఇంటికే పరిమితమై విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం కొద్ది రోజులకు చేతి కర్ర సాయంతో నడిచారు. ఆ తర్వాత ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ తరఫున చేతి కర్ర సాయంతోనే పలు సభలు, సమావేశాల్లోనూ పాల్గొన్నారు. ఇప్పుడు పూర్తిగా కోలుకుని.. వైద్యుల సూచన మేరకు ఓమ్నీ వాహనం నడిపారు.

## బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

### బీజేపీలోకి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27: పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలతో జోరుమీదున్న బీజేపీ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకునేందుకు పావులు కదుపుతోంది. కాంగ్రెస్ చేపడుతున్న అపరేషన్ ఆకర్ష్‌కు ధీటుగా తమ పార్టీలోకి కూడా ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు పక్కా స్కెచ్ వేస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను పోటీలో దింపి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోపు ప్రతి గ్రామంలో కేడర్‌ను కూడగట్టేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలోనే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని బీజేపీలో చేర్చేకునేందుకు ఆ పార్టీలు నేతలు చర్చలు జరుపుతున్నట్లుగా సమాచారం.అయితే, ఆ బాధ్యతలను బీజేపీ పెద్దలు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు కట్టబెట్టినట్లుగా తెలుస్తోంది. మెదక్ జిల్లా నుంచి మహిపాల్ రెడ్డి, బీబీ పాటిల్ చాలా ఏళ్లు బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేశారు. వారిద్దరి మధ్య మంచి అనుబంధం ఉండటంతో బీజేపీ పెద్దలు ఆ బాధ్యతలను పాటిల్ అప్పగించారని టాక్. కాగా, ఇటీవల ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సోదాల్లో రూ.300 కోట్ల మేర అవకతవకలు జరిగాయని తేల్చారు. ఈ పరిణామంతో బీజేపీలో చేరితే కేసు నుంచి ఉపశమనం లభిస్తుందని మహిపాల్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్లుగా సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది. అయితే, ఇటీవల మెదక్ పార్లమెంట్ స్థానంలో భారీగా బీజేపీకి ఓట్లు పోలై బీజేపీ అభ్యర్థి రఘునందర్ రావు గెలుపొందడంతో సీన్ ఒక్కసారిగా మారిపోయింది. దీంతో మహిపాల్ రెడ్డి బీజేపీలో చేరితే తన గెలుపునకు ఢోకా ఉండదని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన అనుకున్నట్లుగానే బీజేపీలో చేరుతారా.. లేక బీఆర్ఎస్‌లోనే ఉండి ఈడీ కేసులను ఏదుర్కొంటారా అనేది అసక్తికరంగా మారింది.

## తెలంగాణలో 18942 ఉపాధ్యాయులకు ప్రమోషన్లు..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27: ఈ నెల 8వ తేదీన ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ జరిగింది. పదవీ విరమణకి మూడు సంవత్సరాల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు తెలంగాణ సర్కార్ ప్రకటించింది. పండిట్, పీఈటీ పోస్ట్ లని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో కోర్టు కేసులతో ఎక్కడ అయితే బదిలీ, పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచే పాఠశాల విద్యా శాఖ కొనసాగించింది. టెట్ తో సంబంధం లేకుండానే ప్రమోషన్లు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెడీ అయింది. కోర్టులో కేసు నడుస్తుండగా మళ్ళీ ఇబ్బందులు రాకుండా చకచకా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తి చేశారు. అయితే, టీచర్ల బదిలీలు, పదోన్నతులను దృష్టిలో పెట్టుకొని ఖాళీ అయ్యే పోస్టులను పరిగణనలోకి తీసుకునే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ వేసింది. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతులు, బదిలీల్లో 18 వేల 942 మంది టీచర్లకి ప్రమోషన్ రానుంది. సెకండరీ గ్రేడ్ టీచర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ గా 17 వేల 72 మందికి పదోన్నతి లభించనుంది. స్కూల్ అసిస్టెంట్ నుంచి హెడ్ మాస్టర్ గా 1870 మందికి పదోన్నతి వచ్చింది. ఇక, ఎస్జీటీ బదిలీలు మినహా టీచర్ల పదోన్నతి, బదిలీల ప్రక్రియ పూర్తి అయింది.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కీలక విజ్ఞప్తి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27: రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బీ బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బీ రాజశేఖర్, కార్యదర్శులు బీ జగదీశ్వర్, గండ్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని పేర్కొన్నారు. అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తిచేశారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్?జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా...ఆయన సానుకూలంగా స్పందించినట్లు సంఘం సభ్యులు తెలిపారు.



మిగతా..

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శుక్రవారం 28 జూన్ 2024


## ఫోన్ ట్యాపింగ్ కేసు...నిందితులకు కోర్టులో చుక్కెదురు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు భుజంగరావు, ప్రణీత్ రావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌లను కోర్టు కొట్టివేసింది. పోలీసుల వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది. బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును నేటికి వాయిదా వేసింది. తాము నిబంధనల మేరకు 90 రోజుల్లోనే ఛార్జిషీట్ దాఖలు చేశామని పోలీసులు కోర్టుకు తెలిపారు.

## ఒకే ఒక ఎన్టీఆర్.. ఒకే ఒక రామోజీరావు.. ఇద్దరూ ఇద్దరే నన్న ఏపీ సీఎం చంద్రబాబు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 27: ఒకే ఒక ఎన్టీఆర్.. ఒకే ఒక రామోజీరావు.. ఇద్దరూ ఇద్దరే అని వ్యాఖ్యానించారు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు.. ఆంధ్రప్రదేశ్‌లోని కానూరులో గురువారం ప్రభుత్వం నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తో పాటు రామోజీరావుకు భారతరత్న ఇవ్వాలన్నది ప్రతీ ఒక్కరి ఆకాంక్ష అన్నారు.. ఇక, అమరావతి, ఢిల్లీలో రామోజీ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తాం.. అమరావతిలో ఓ రోడ్ కు రామోజీ మార్గ్ అని పేరు పెడతాం.. విశాఖలో రామోజీరావు చిత్రపురి నిర్మిస్తాం అని పేర్కొన్నారు.. భయమనేది రామోజీరావు జీవితంలో లేదు.. పోరాటం ఆయనలో ఓ భాగం.. రామోజీరావు అక్షర శిఖరం.. సాధారణ కుటుంబంలో పుట్టి అచంచలమైన విశ్వాసంతో ఎదిగారు.. రామోజీరావు వ్యక్తి కాదు వ్యవస్థ.. చేపట్టిన ఏ రంగమైనా ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేశారు అంటూ ఆ అక్షర యోధుడిని స్మరించుకున్నారు. మార్గదర్శిలో ప్రతీ పెట్టుదారుడు రామోజీరావు వెంటే నిలిచారంటే అదీ ఆయన విశ్వసనీయత అన్నారు చంద్రబాబు.. 40 ఏళ్లుగా నెంబర్1 లో ఈనాడు ఉందంటే ఎంతటి కార్యదీక్ష ఉందో అందరూ అర్థం చేసుకోవాలన్న ఆయన.. రాజధానికి రామోజీరావు సూచించిన పేరు ప్రపంచ మంతా మార్మోగింది.. తెలుగు భాష అంటే రామోజీరావుకు ఎనలేని అభిమానం, తెలుగు జాతి అంటే ఎనలేని ఆప్యాయత.. రామోజీరావు స్థాపించిన వ్యవస్థ ఆయన కుటుంబ సభ్యులదే కాదు, 10 కోట్ల ప్రజలది అన్నారు. ఇక, విశాఖలో రామోజీరావు మొదటి అడిషన్ పెట్టారు.. ఈనాడు ప్రజాగళంగా ప్రజా చైతన్యం కోసం పనిచేస్తున్నది.. పత్రికా రంగంలో ఉండి రామొజీరావు ప్రజా సమస్యల కోసం పని చేసారు.. సినిమా రంగంలో, జర్నలిజంలో ఎందరినో తయారు చేసారు.. ఒక మెగా స్కేలులో ఆలోచించి జయప్రదం చేసే వ్యక్తి రామోజీరావు.. ఇతర రాష్ట్రాలలో తుఫానులు వచ్చినా ముందుండి సేవలు అందించారు.. ఏ పని చేసినా ప్రజాహితం కోసం పని చేసారు రామోజీరావు.. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తిగా ప్రజలు గుర్తు పెట్టుకుంటారు అని కొనియాడారు..

## కేంద్ర నిధులను వినియోగించుకోవాలి..

### అధికారులకు ఏపీ మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 27: గ్రామాలాభివృద్ధికి కేంద్రం నుంచి విడుదలవుతున్న నిధుల ను సక్రమంగా వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ విభాగాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో ప్రజలకు అందించే తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అతిసారం కేసులు ప్రబలకుండా స్వచ్ఛమైన మంచి నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని సారించాలని, తాగునీటి సౌకర్యం లేని గ్రామాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ లాంటి కేంద్ర నిధులు వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం కేంద్ర నిధులు వాడుకోలేకపోయిందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ అమలు నిధుల వివరాలు ఇవ్వాలని ఆయన వెల్లడించారు.

## చాయ్ పెట్టనందుకు కోడలును చంపేసిన అత్త....

### అత్తాపూర్‌లో దారుణం..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27: హైదరాబాద్ నగరంలో దారుణం చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పరిధిలోని హసన్ నగర్ లో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం వెలుగులోకి వచ్చింది. అయితే, ఇంట్లో ఉరేసుకొని చనిపోయిన వివాహితను చున్నీతో ఉరి వేసి ఆమె అత్త హత్య చేసినట్లుగా మృతురాలి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఈ ఘటనపై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తుండగా.. వరకట్న వేధింపులా? కుటుంబ కలహాలా అనే విషయంపై దర్యాప్తు చేశారు. అయితే, పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, సంగారెడ్డికి చెందిన పర్వీనా బేగమ్ అనే కోడల్ని అత్తా అజ్మీరా బేగం చాయ్ పెట్టనందుకు చంపేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇక, 10 ఏళ్ల క్రితం అబ్బాస్ (ఆటో డ్రైవర్) తో పెళ్లి జరిగింది.. వీరికి ఇద్దరు బాబులు కూడా ఉన్నారు.. గత కొన్ని రోజులుగా కుటుంబంలో కలహాలు కొనసాగుతున్నట్లు కూడా పేర్కొన్నారు.. ఈ నేపథ్యంలో కోడలుపై కక్షగట్టిన అత్తా కోడల్ని హత మార్చినట్లు ఒప్పుకుంది. చున్నీతో కోడలి గొంతూ బిగించి చంపినట్లు తెలిపింది. వివాహిత పర్వీనా బేగంను అత్త హత్య చేసిడంతో మృతురాలు కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు.

## నెల్లూరు సెంట్రల్ జైలుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.. 14 రోజులు రిమాండ్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 27: ఏపీ మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈవీఎంల ధ్వంసంతో పాటు ఎన్నికల రోజు దాడులకు పాల్పడటం, ఇతరత్రా నాలుగు కేసుల విషయంలో నిన్న పిన్నెల్లిని అరెస్టు చేసిన పోలీసులు.. మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపరిచారు. మొత్తం నాలుగు కేసులకు సంబంధించి విచారణ జరగ్గా.. రెండు కేసుల్లో బెయిల్ మంజూరు చేశారు. మరో రెండు కేసులకు సంబంధించి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నరసరావుపేట ఎస్పీ కార్యాలయం వద్ద నుంచి పిన్నెల్లిని భారీ బందోబస్తు మధ్య నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. పోలింగ్ రోజు రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేయడం, అడ్డుకోబోయిన టీడీపీ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పల్నాడు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలింగ్ మరుసటి రోజు కారంపూడిలో అరాచకం సృష్టించడం, అడ్డుకోబోయిన సీఐపై దాడి చేసి కేసుల్లో పిన్నెల్లితో పాటు ఆయన తమ్ముడు, అనుచరులపై కేసులు పెట్టారు. ఈ నాలుగింటిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు.కానీ ఈ కేసుల విషయంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో ఇన్నిరోజులు అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ బెయిల్‌ను హైకోర్టు బుధవారం రద్దు చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసిన గంటలోనే ఆయన్ను అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు.

## ఆ కమిషన్ రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్... విచారణ నేటికి వాయిదా



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:విద్యుత్ కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన విచారణ కమిషన్‌ను రద్దు చేయాలంటూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. విద్యుత్ కొనుగోళ్లపై తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను వేసింది. దీనిని రద్దు చేయాలని కేసీఆర్ కోర్టుకు వెళ్లారు.గురువారం విచారణ అనంతరం కేసీఆర్ తరఫు న్యాయవాది ఆదిత్య మీడియాతో మాట్లాడుతూ... విద్యుత్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ఏకపక్షంగా వివరాలు వెల్లడించారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమన్నారు.విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై వివరణ ఇవ్వాలని కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని... అయితే ఆయన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఉండటంతో కొంత గడువు కోరినట్లు చెప్పారు. నోటీసులకు సమాధానం ఇవ్వకముందే జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారన్నారు.రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో తీవ్ర విద్యుత్ సమస్య ఉందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం తర్వాతే విద్యుత్ కొనుగోళ్లు జరిగినట్లు చెప్పారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ జ్యుడీషియరీ సంస్థనే అన్నారు. దేశంలో ఎన్నో పవర్ ప్లాంట్లను భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ల పద్ధతిలో నిర్మించారని... కానీ ఇక్కడ లోపాలు ఉన్నట్లు కమిషన్ చెబుతోందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయాలపై ప్రత్యేకంగా కమిషన్ వేయకూడదని తెలిసినా ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. కేసీఆర్ సమాధానం ఇవ్వకముందే విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణంలో తప్పు జరిగినట్లు జస్టిస్ నర్సింహారెడ్డి మాట్లాడారన్నారు.

## కేసీఆర్ మహాసంకల్పం నెరవేరిన రోజు ఇది

### సీతారామ ప్రాజెక్టుపై కేటీఆర్ ట్వీట్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27: ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయిని సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వెనుకాల గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి ఎంతో ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆ ప్రాజెక్టు పనులు 70 శాతం పూర్తయ్యాయి. మొత్తానికి ఆ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను గురువారం నిర్వహించగా, విజయవంతమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. మరో స్వప్నం సాకారమైన క్షణమిది.. కేసీఆర్ మహాసంకల్పం నెరవేరిన రోజు ఇది అని కేటీఆర్ పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు తన గుండెకాయ అని కేసీఆర్ గతంలోనే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న కరువును శాశ్వతంగా పారదోలే వరప్రదాయినికి కేసీఆర్ జీవం పోశారని కొనియాడారు. సీతారామ ప్రాజెక్టు పనులను శరవేగంగా పరుగులు పెట్టించి, పటిష్ఠ ప్రణాళికను తయారు చేసి యుద్ధ ప్రతిపాదికన అమలు చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మంతో పాటు మహబూబాబాద్ జిల్లాల్లోని.. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని తెలిపారు. ఇక ఖమ్మంలోని ప్రతి ఇంచుకు ఇక ధోకా లేదు.. దశాబ్దాలపాటు దగాపడ్డ రైతుకు ఇక చింత లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాలమైనా.. కాకపోయినా.. పరవళ్లు తొక్కుతున్న ఈ గోదావరి జలాలతో.. ఖమ్మం రైతుల జీవితాల్లో సరికొత్త వెలుగులు రానున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ కలను సాకారం చేసి.. ఈ "జలవిజయం"లో భాగస్వాములైన.. నీటిపారుదల అధికారులు, సిబ్బందికి అభినందనలు.. కష్టపడిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.. జై తెలంగాణ.. జై సీతారామ ప్రాజెక్టు అంటూ కేటీఆర్ తన ట్వీట్ చేశారు. .

## కల్వకుంట్ల డ్రామారావా...
## అంటూ తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:సీతారామ ప్రాజెక్ట్ ద్వారా 10 లక్షల ఎకరాలకు నీరు అందనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్?పై 'తెలంగాణ కాంగ్రెస్' ఎక్స్ హ్యాండిల్ స్పందించింది. 'కల్వకుంట్ల డ్రామారావా!' అంటూ ట్వీట్ చేసింది. 2014 లోనే రూ.3000 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుని, మీ కమిషన్ల కోసం రీడిజైన్ పేరుతో రూ.18,500 కోట్లకు పెంచి పదేళ్లు ఆలస్యం చేశారని పేర్కొంది. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతుల్లో, భూ సేకరణలో, బాధితులకు పునరావాసం అందించడంలో నిర్లక్ష్యం చేసి, మీరు మాత్రం అందినకాడికి దోచుకున్నారని ఆరోపణలు గుప్పించింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక జనవరి 7, 2024 నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాజెక్ట్ పురోగతిపై రివ్యూ నిర్వహించి, ఆరు నెల్లలో పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రారంభించారని పేర్కొంది. దాని ఫలితమే ఇప్పుడు నువ్వు చూస్తున్న ఈ గోదావరి జలకళ అని పేర్కొంది.అవినీతితో ఆగమాగం ప్రాజెక్టులు కట్టి, పడగొట్టడం, పంపుహౌజులను కట్టి, వరదతో ముంచెత్తడం, మంచిచేసే వారిపై దుష్ప్రచారాలతో బురద జల్లడమే మీకు తెలుసునని ఎక్స్ వేదిగా విమర్శలు గుప్పించింది. 'ఇప్పుడు చెప్పు.. కాంగ్రెస్ వస్తే ఏమొచ్చే! ఎగిసిపడే గోదావరమ్మ జల కళ వచ్చే! తెలంగాణ రైతన్నల జీవితాల్లో వెలుగొచ్చే!' అని పేర్కొంది. కాగా, సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తై... ఈరోజు ట్రయల్ రన్‌ను నిర్వహించింది.

## ఆగస్టు కాదు అంతకన్నా ముందే ..

### రైతు రుణమాఫీపై భట్టి



ఇయ్యాల్టి న్యూస్, కొత్త గూడెం, జూన్ 27: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం కొత్తగూడెంలో పర్యటివచారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో కలిసి కొత్త గూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. వర్ష కాలం నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గోదావరి వరదలపై కలెక్టరేట్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఆ తరువాత సహచర మంత్రులతో కలిసి మనుగూరు బయలుదేరి వెళ్లి మాతృవియోగం పొందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను పరామర్శించారు. అదే విధంగా ఇటీవల స్వర్గస్థులైన పద్మశ్రీ ఆవార్డు గ్రహీత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు.
అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిస్తామన్నారు. ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం. రైతు రుణమాఫీని ఎవరు ఆపలేరన్నారు. ప్రజాభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా అమలు చేస్తామని, గత పాలకులు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి 50 వేల కోట్లు అప్పు తెచ్చి మిషన్ భగీరథ చేపట్టారు.. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారు.. అయినా ఇంటింటికి తాగు నీటిని ఇవ్వలేకపోయారు

### ఇయ్యాల సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై

## మంత్రులు సీతక్క, కొండా సురేఖ రివ్యూ..!



ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, జూన్ 27: నేడు వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో అమంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎంకు నివేదించనున్న పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్, భూగర్భ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, కాళోజీ కళాక్షేత్రం, మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, హనుమకొండ ఐడీఓసీ కార్యాలయంలో చేపట్టనున్న వన మహోత్సవం, మహిళా శక్తి కార్యక్రమం తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమాలోచనలు చేశారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ను జాగ్రత్తగా పర్యవేక్షించడంతో పాటు ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి సీతక్క, కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు సత్య శారదా దేవి, ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, పలువురు అధాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

జనరల్ న్యూస్ శుక్రవారం 28 జూన్ 2024



# పరుగులు తీసిన స్టాక్ మార్కెట్...లాభాలతో ముగింపు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్ , జూన్ 27:** జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు ఆశాజనకంగా ఉన్న నేపథ్యంలో, భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సాయంత్రానికి లాభాల బాటలో దూసుకుపోయాయి. గురువారం ఉదయం ట్రేడింగ్ ఆరంభంలో నష్టాలు చవిచూసినప్పటికీ... సెన్సెక్స్, నిఫ్టీ క్రమంగా పుంజుకున్నాయి. సెన్సెక్స్ 563.93 పాయింట్ల వృద్ధితో తొలిసారిగా 79 వేల మార్కును అందుకుంది. ముగింపు సమయానికి సెన్సెక్స్ 79,243.18 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ సైతం జోరు ప్రదర్శించింది. ఆరంభంలో ఒడిదుడుకులు మినహాయిస్తే... ముగింపు సమయానికి ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది. 175.70 పాయింట్ల వృద్ధితో 24,044.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 24 వేల మార్కు అందుకోవడం ఇదే మొదటిసారి. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, జేఎస్ డబ్ల్యూ స్టీల్ సంస్థల షేర్లు లాభపడ్డాయి. సన్ ఫార్మా, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా షేర్లు నష్టాలు చవిచూశాయి.

# నిత్య పెళ్లికూతురికి హెచ్ఐవీ..

## రెండు రాష్ట్రాల్లోని యువకుల్లో టెన్షన్ టెన్షన్..!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27: అందం, డబ్బు ఉన్న అమ్మాయిల్ని టార్గెట్ చేసి, ప్రేమ పేరుతో వలలో వేసుకుని మోసం చేశాడంటూ అమ్మాయిలు పోలీసులను ఆశ్రయిస్తుంటారు. ప్రేమ, పెళ్లి పేరుతో తమను చీట్ చేశాడని, తమ వద్ద ఉన్న బంగారు, వెండి, నగదు వంటివి దోచుకుని తమను రోడ్డుమీద వదిలేశాడంటూ బాధిత యువతులు బోరున విలపించే వార్తలు అనేకం చూశాం. అయితే, ఇప్పుడు ట్రెండ్ మారింది. నేరాల్లోనూ తామేమీ తక్కువ కాదంటున్నారు కొందరు యువతులు. అన్నిట అబ్బాయిలే కాదు.. యువతులు కూడా ఆరు ఆకులు ఎక్కువే చదువుకున్నామని నిరూపిస్తున్నారు. యువతులు కూడా నిత్య పెళ్లి కూతుర్లుగా మారి యువకుల్ని చీట్ చేస్తున్న ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, ఓ నిత్య పెళ్లికూతుర్ని అరెస్ట్ చేశారు పోలీసులు. ఇందులో భాగంగా ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా టెస్ట్ రిపోర్ట్స్ చూసిన ఖాకీలకు షాక్ తగిలినంత పనైంది. హెచ్ఐవీ పాజిటివ్ అని తేలింది. దీంతో అప్రమత్తమయ్యారు అధికారులు. ఉత్తరాఖండ్‌లోని యూఎస్ నగర్ జిల్లాకు చెందిన 20 ఏళ్ల మహిళ యూపీ, ఉత్తరాఖండ్‌లలో పెళ్లి పేరుతో పలువురిని మోసం చేసింది. ఒకరికి తెలియకుండా మరొకరిని దొంగ పెళ్లి చేసుకుని నగలు, నగదుతో ఉడాయించేది. విషయం ఎట్టకేలకు పోలీసులకు తెలియటంతో యూపీ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి ముజఫర్‌నగర్ జైలుకు తరలించారు. అక్కడ ఆమెకు వైద్య పరీక్షలు చేయగా, హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.. దీంతో పోలీసులకు షాక్ తిన్నంతపనైంది. ఆమె తనకున్న వ్యాధిని గతంలో ఎంతమందికి వ్యాపింపచేసిందోనని ఆందోళన మొదలైంది. గతంలో ఆమెను పెళ్లి చేసుకున్న యువకుల ఆచూకీ కోసం యూపీ పోలీసులు వేట కొనసాగిస్తున్నారు.

# పెండ్లి దావత్ బిర్యానీలో లెగ్ పీస్ లేదని... పొట్టుపొట్టుగా కొట్టుకున్నరు....



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో వధూవరుల కుటుంబాల మధ్య గొడవ జరగడంతో వివాహ వేడుక రణరంగంగా మారింది. బిర్యానీలో చికెన్ లెగ్ పీస్ మిస్ కావడంపై గొడవ జరిగినట్లు సమాచారం. పెళ్లికి హాజరైన అతిథులకు వడ్డించిన బిర్యానీలో చికెన్ లెగ్ పీస్‌లు పడలేదనే కోపంతో సంతోషకరమైన వివాహ వేడుక సమయంలో జరిగిన గొడవతో ఆ ప్రాంతం యుద్ధ భూమిగా మారింది. బిర్యానీలో చికెన్ లెగ్ పీస్‌లు వడ్డించలేదని పెళ్లికొడుకు తరఫు అతిథులు ఆరోపించడంతో ఇరువర్గాల నడుమ ఘర్షణ చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో జరిగిన వివాహ వేడుకలో అతిథులకు వడ్డించిన బిర్యానీలో చికెన్ లెగ్ పీస్‌లు మిస్ అయ్యాయన్న ఆరోపణతో వదూవరుల బంధువులు ఘర్షణ పడ్డారు. ఇరు వర్గాల నడుమ తీవ్ర వాగ్వాదం చెలరేగడంతో సంతోషకరమైన సంఘట గందరగోళంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బిర్యానీలో చికెన్ లెగ్ పీస్‌లు వడ్డించలేదని వధువు తరఫు కొందరు అతిథులు ఆరోపించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇది క్యాటరింగ్ సిబ్బంది, వరుడి కుటుంబ సభ్యులపై తీవ్రమైన వాదనలు, ఆరోపణలకు దారితీసింది. పరస్పరం కుర్చీలు ఎత్తుకుని మరీ కొట్టుకున్నారు. ఇరువురి బంధువులు ఆవేశంతో వరుడి కుటుంబీకులు పెళ్లికి నిరాకరించారు. కానీ, పెద్దలు సర్ది చెప్పి ఒప్పించడంతో వధూవరుల కుటుంబ సభ్యులు రాజీకి వచ్చారు. వివాహ లాంఛనాలు పూర్తి చేయడానికి అనుమతించారు.


# స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు.. సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27: భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమికి తిరిగిరావడం మరింత ఆలస్యం కానుంది. ఈ నెల 5న పది రోజుల మిషన్ భాగంగా మరో వ్యోమగామి విల్‌మోర్‌తో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 14న వారిద్దరు భూమికి తిరిగి రావాల్సి ఉన్నది. అయితే బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం నిలిచిపోయింది. దీంతో జూన్ 26న వారి తిరుగు ప్రయాణానికి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ షెడ్యూల్ చేసింది. కానీ మరోసారి ల్యాండింగ్ వాయిదా పడింది. అయితే వారిద్దరు భూమిపైకి ఎప్పుడు వస్తారనే విషయమై నాసా ఇంకా స్పష్టత ఇవ్వలేదు. నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా బోయింగ్ సంస్థ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను రూపొందించింది. ఆ వ్యోమనౌకకు ఇదే తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర. ఐఎస్ఎస్‌కు వెళ్లడానికి ముందు ప్రయోగం సమయంలోనూ వివిధ సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. హీలియం లీకేజీ కారణంగా గైడెన్స్-కంట్రోల్ థ్రస్టర్లలో లోపం తలెత్తి పలుమార్లు ప్రయోగం వాయిదా పడింది. పలుమార్లు వాయిదా పడిన తర్వాత జూన్ 5న వారిని అంతరిక్ష కేంద్రంలోకి పంపించారు. అయితే వారిద్దరు తిరిగి రావడానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. తాజా షెడ్యూల్ ప్రకారం వీరిరువురు జులై 2న తిరిగి భూమ్మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే ఐఎస్ఎస్‌కు అటాచ్ అయి ఉన్న స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకవుతున్నట్లు బోయింగ్‌తో పాటు నాసా గుర్తించాయి. దీంతో స్టార్‌లైనర్‌లో సునీత తిరిగి రావడం మరింత ఆలస్యమవుతుందని నాసా భావిస్తోంది. ఈనేపథ్యంలో టెస్లాచీఫ్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్‌లో సునీతను వెనక్కి రప్పించే అంశాన్ని నాసా పరిశీలిస్తోంది. అయితే ఈ విషయాన్ని బయటికి వెల్లడించడం లేదు. మార్చ్‌లో నలుగురు వ్యోమగాములను ఐఎస్-ఎస్‌కు తీసుకువెళ్లిన క్రూ డ్రాగన్ భూమికి తిరిగివచ్చేందుకు అంతరిక్షంలో రెడీగా ఉంది. ఇందులో ఇద్దరు లేదా నలుగురు లేదా మరింతమందిని భూమి మీదకు తీసుకువచ్చే వెసులుబాటు ఉన్నది. అనుకున్న సమయానికి స్టార్‌లైనర్ మరమ్మతులు పూర్తి కాకపోతే మస్క్ క్రూ డ్రాగన్‌లోనే సునీత తిరిగి వచ్చే అవకాశం ఉన్నది.

## కన్నకూతురిపై కన్నేసిన తండ్రి..

# కట్టుకున్న భర్తను చంపేసిన భార్య..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూన్ 27: సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం సుల్తాన్ పూర్?లో అర్థరాత్రి దారుణం చోటుచేసుకుంది. భర్త మానయ్యను భార్య ఇందిర గొడ్డలితో నరికి కడ తేర్చింది. సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన మానయ్య, ఇందిరా దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నారు. పెద్ద కూతురు భర్త అనారోగ్య కారణంగా మృతి చెందడంతో సంగారెడ్డిలో కూలీగా పని చేస్తోంది. సుల్తాన్పూర్?లోని తల్లి తండ్రుల ఇంటి వద్ద ఉంటుంది. చిన్న కూతురుని గ్రామంలోనే వివాహం చేశారు. కొడుకు గత ఆరు నెలల క్రితం కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో పెద్ద కూతురు తల్లి ఇందిరా వద్ద ఇంట్లోనే ఉంటుంది. మద్యానికి బానిసగా మారిన మానయ్య మత్తులో నరరూప రాక్షసుడిలా మారి కన్న కూతురిపై కన్నేశాడు. నిన్న రాత్రి తాగి భార్య ఇందిరాతో గొడవ పడ్డాడు. అనంతరం మానయ్య కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని తట్టుకోలేని భార్య ఇందిరా భర్తను నరికి చంపింది. చాలా కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. అనంతరం తన భర్తను చంపినట్లు తల్లి కూతుర్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. భర్త మానయ్య మృతదేహాన్నిసంగారెడ్డి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకుని పల్కల్ పోలీస్ స్టేషన్?కు తరలించారు.

# వికసిత్ భారత్‌కు ప్రజలు మద్దతు ఇచ్చారు.. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే పాలనః రాష్ట్రపతి



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 27:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పార్లమెంటును ఉద్దేశించిన ప్రసంగించారు. లోక్‌సభ సమావేశాల్లో భాగంగా పార్లమెంటు ఉభయసభలు లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వ ప్రాధాన్యతలను పార్లమెంటు ముందుంచారు. భారత్‌లో జరిగిన ఎన్నికలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత ప్రజలు వరుసగా మూడోసారి మెజారిటీతో సుస్థిర ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేశారో ప్రపంచం చూసింది అంటూ రాష్ట్రపతి తన ప్రసంగాన్ని కొనసాగించారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. 18వ లోక్‌సభ ఏర్పడిన తర్వాత, రాష్ట్రపతి ముర్ము మొదటిసారి సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. కొత్త లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. నేటి నుంచి రాజ్యసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులందరికీ రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా దేశ ఓటర్ల విశ్వాసాన్ని చూరగొన్నారు. ప్రజల ఆశలు, ఆక్షాంక్షలకు అనుగుణంగా పని చేయాలని రాష్ట్రపతి హితవు పలికారు. ప్రజల నమ్మకాన్ని మీరు వమ్ము చేయరని భావిస్తున్నా అన్న రాష్ట్రపతి, కొత్త స్పీకర్ ఓం బిర్లా ప్రజాస్వామ్య పరిరక్షణ చేస్తారని ఆశిస్తున్నానన్నారు. రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగంలో ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను కూడా ప్రస్తావించారు . ప్రపంచంలోనే ఇదే అతిపెద్ద ఎన్నికలని ఆమె అన్నారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారు. అనేక దశాబ్దాలుగా కాశ్మీర్ లోయలో ఓటింగ్ జరగలేదన్న రాష్ట్రపతి, తొలిసారిగా రికార్డులు బద్దలై జమ్మూ కాశ్మీర్ నుండి ఈ ఎన్నికలలో విజయం సాధించి ఎంపీగా పార్లమెంటులో అడుగుపెట్టారన్నారు. నాలుగు దశాబ్దాలుగా జమ్మూకశ్మీర్ విషయంలో శత్రువులు దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో జమ్ముకశ్మీర్ విషయంలో మార్పు కనిపించింది. ప్రభుత్వం, ప్రజాస్వామ్యంపై ప్రజలు విశ్వాసం ఉంచారు. వారి ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేస్తుందని ప్రజలు నమ్మారని అన్నారు. ఉభయ సభల సంయుక్త ప్రసంగంలో నీట్ పేపర్ లీక్ గురించి ప్రస్తావించారు రాష్ట్రపతి. ఈ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున దుమ్మెత్తిపోశాయి. దేశంలోని ప్రతి యువకుడికి పెద్ద కలలు కనడానికి, వాటిని నెరవేర్చుకోవడానికి సరైన వాతావరణాన్ని కల్పించడంలో మా ప్రభుత్వం నిమగ్నమై ఉందని ఆమె అన్నారు.

## ప్రతిపక్షాలకు దెబ్బ.....

# లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పోస్టు కూడా ఎన్డీయేకే..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 27: లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ముగిసింది. 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా స్పీకర్ పదవి కోసం అధికార, ప్రతిపక్షాలు పోటీ పడ్డాయి. చివరకు బీజేపీ ఎంపీ ఓం బిర్లా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. రెండోసారి ప్రతిష్టాత్మక పదవిని చేపట్టారు. సాధారణంగా ఏకాభిప్రాయంతో అధికార, ప్రతిపక్షాలు స్పీకర్‌ని ఎంపిక చేస్తూ రావడం సాంప్రదాయంగా ఉంది. అయితే, ఈ సారి డిప్యూటీ స్పీకర్ పదవి తమకు ఇవ్వాలని ప్రతిపక్ష ఇండీ కూటమి డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే స్పీకర్ పదవికి పోటీని నిలిపింది.ఇదిలా ఉంటే, నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి, రెండు పర్యాయాల్లో ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్ పదవిని ఈ సారి భర్తీ చేయనున్నారు. సంప్రదాయానికి భిన్నంగా ప్రతిపక్షానికి కాకుండా ఈ సారి ఈ పదవిని ఎన్డీయే కూటమి అంటిపెట్టుకునే అవకాశం ఉంది. దీంతో అధికార ఎన్డీయే, ప్రతిపక్ష ఇండియా కూటమి మధ్య మరింత వాగ్వాదం చెలరేగే అవకాశం కనిపిస్తోంది. గతంతో పోలిస్తే ఈ సారి బీజేపీ మిత్రపక్షాలైన తెలుగుదేశం, నితీష్ కుమార్ జేడీయూ, షిండే శివసేన పార్టీలపై ఎక్కువగా ఆధారపడింది. స్పీకర్ ఎన్నిక ముందు మిత్రపక్షాలు స్పీకర్ పోస్టును కోరినప్పటికీ, బీజేపీ ఈ పదవి ఇచ్చేందుకు ఇష్టపడలేదు. ఈసారి డిప్యూటీ స్పీకర్ పదవి మిత్రపక్షాలుకు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

# రేపటి నుంచి అమర్‌నాథ్ యాత్ర.. జమ్మూల్లో టోకెన్ల జారీ



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27: అమర్‌నాథ్ యాత్ర రేపు 29న మొదలవనున్నది. యాత్రకు ముందురోజు అంటే శుక్రవారం మొదటి బ్యాచ్ బేస్ క్యాంప్ భగవతినగర్ జమ్మూ నుంచి బల్తాల్, పహల్గామ్ బయలుదేరి వెళ్లనున్నాయి. ఈ క్రమంలో బుధవారం జమ్మూలోని సరస్వతి ధామ్‌లో ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్ కోసం టోకెన్ల జారీ మొదలైంది. తొలిరోజు బల్తాల్, పహల్గాం నుంచి వెళ్లేందుకు సుమారు 1000 టోకెన్లు జారీ చేశారు. యాత్రికులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు జనం భారీగా తరలివచారు. సరస్వతి ధామ్‌కు తెల్లవారుజామున 4 గంటల నుంచి యాత్రికులు చేరుకొని.. క్యూలైన్లలో బారులు తీరారు. బంగ్లాదేశ్ నుంచి సైతం నలుగురు భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని జమ్మూకు చేరుకున్నారు. భద్రతలో ఎలాంటి లోపం లేకుండా చూసేందుకు భద్రతా బలగాలు మార్క్ డ్రిల్ నిర్వహించి, ఏర్పాట్లను పరిశీలించాయి. ఇటీవల ప్రయాణికుల వాహనంపై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భద్రతా బలగాలను భారీగా మోహరించారు. డ్రోన్లు, 365 డిగ్రీస్ యాంగిల్ సీసీ కెమెరాల సాయంతో వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. జమ్మూ-శ్రీనగర్ హైవేపై ప్రతి 500 మీటర్లు, కిలోమీటరుకు సెక్యూరిటీ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ 24 గంటలూ సాయుధ సైనికులను మోహరించి తనిఖీలు చేయనున్నారు. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే వారంతా సాయంత్రం 7గంటల్లోగా భగవతినగర్‌లోని బేస్ క్యాంప్‌లోకి ప్రవేశించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారంతా ఇప్పటికే జమ్మూకు తరలివస్తున్నారు. యాత్రికుల కోసం తక్షణ రిజిస్ట్రేషన్ గురువారం ఉదయం వైష్ణవి ధామ్, పంచాయతీ భవన్, రైల్వే స్టేషన్ సమీపంలోని మహాజన్ హాల్.. అలాగే, పురాణి మండిలోని శ్రీరామ దేవాలయం, గీతా భవన్ (సాధుల కోసం) వద్ద మొదలవనున్నది.

## ట్రాక్ తప్పిన ఖా'కీచకుడు'..

# మైనర్ బాలికను ట్రాప్ చేసి..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూన్ 27: జనాలకు రక్షణగా నిలవాల్సిన ఓ కానిస్టేబుల్ గతి తప్పాడు. ఓ మైనర్ బాలికను ట్రాప్ చేసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్ రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. మైనర్లను టార్గెట్ చేసి.. వారి ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడు ఈ కీచకుడు. తాజాగా ఇంటర్ చదివే బాలికను ఇలానే బెదిరించి.. అత్యాచారం చేశాడు. బాధితురాలు, తన తల్లి సాయంతో పోలీసులుకు ఫిర్యాదు చేసింది. 2020 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ ప్రదీప్ గతంలో రాజేంద్రనగర్, కొంపల్లి, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో పని చేశాడు. ప్రస్తుతం అతడు శంషాబాద్ ఆర్.జి.ఏ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్నాడు. అయితే రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న క్రమంలో స్థానికంగా ఉండే ఓ బాలికను ప్రదీప్ ట్రాప్ చేశాడు. ఇంటికి ఎదురుగా ఉన్న మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పాడు. చర్చికి వెళ్లే సమయంలో చనువు పెంచుకుని.. పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. తన భార్యకు పిల్లలు పుట్టరని ఆమెను వదిలేస్తానని చెప్పుకొచ్చాడు. ఆపై మైనర్‌పై లైంగిక దాడి చేసి.. ఆ దృశ్యాలు రికార్డు చేశాడు. వాటిని సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తూ.. పలుమార్లు అత్యాచారం చేసినట్లు తెలిపారు బాధితురాలి తల్లి. శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక ప్రవర్తనలో మార్పులు గమనించిన పేరెంట్స్.. గట్టిగా అడగడంతో విషయం చెప్పిందంటున్నారు తల్లిదండ్రులు. దీంతో బాధితులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రదీప్ గతంలో కూడా ఇలా లైంగిక వేధింపులకు పాల్పడి సస్పెండ్ అయినట్లు తెలిసింది. కానిస్టేబుల్ ప్రవర్తనపై ఉన్నతాధికారులు సీరియస్ యాక్షన్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## నార్త్ అమెరికాలో 'కల్కి' జోరు.. ఆర్ఆర్ఆర్ రికార్డు బేజారు



**చూసి ముర్వాలే**

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27: యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'కల్కి 2898 %ూాణ%'. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకున్న ఈ సినిమా గురువారం ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో జోరును చూపించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీ ఆర్ఆర్ఆర్ రికార్డును బ్రేక్ చేసింది. యూఎస్ సహా విదేశాల్లో షోలు ప్రదర్శితం అయిపోయాయి. భారత్‌లోనూ ఇప్పటికే షోలు పూర్తి అయ్యాయి. ఈ మూవీకి మంచి పాజిటివ్ టాక్ వచ్చింది. కలెక్షన్ల కూడా భారీగా వస్తున్నాయి. ఈ క్రమంలో నార్త్ అమెరికాలో ఓ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఆర్ఆర్ఆర్ పేరిట ఉన్న రికార్డును తిరగరాసింది. ఇక్కడ ప్రీమియర్స్ పరంగా అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా నిలిచింది. ప్రీమియర్ షోలతో, ఇప్పటి వరకు ఏకంగా 3.72 మిలియన్ డాలర్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఈ క్రమంలో నార్త్ అమెరికాలో అత్యధిక ఓపెనింగ్ అందుకున్న భారతీయ చిత్రంగా నిలిచింది. గతంలో ఆర్ఆర్ఆర్ ప్రీమియర్స్, తొలి రోజు కలిపి 3.42 మిలియన్లు వసూలు చేసింది.



## డోస్ పెంచిన యాంకర్ విష్ణుప్రియ..

### ఎద అందాలు మొత్తం ఓపెన్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27: యాంకర్ విష్ణుప్రియ కాస్త డోస్ పెంచింది. ఎద అందాలు మొత్తం ఓపెన్ చేసి షేర్ చేసిన పిక్స్ నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి.



## ఎద అందాలతో మత్తెక్కిస్తున్న కైరా వాసుదేవన్..

### మీరెప్పుడూ చూడని గ్లామర్ ట్రీట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27: కైరా వాసుదేవన్ మోడల్‌గా, సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్‌గా రాణిస్తున్నారు. సోషల్ మీడియాలో 100%ఖ% ఫాలోవర్స్‌ను కలిగి ఉన్నారు. తాజాగా ఆమె ఫోటోషూట్ వైరల్ అవుతున్నది.



### బికినీ బ్రాతో...

## జ్ఞానేశ్వరి కాండ్రేగుల అందాల సోయాగాలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27: జ్ఞానేశ్వరి కాండ్రేగుల తెలుగు సినిమా పరిశ్రమలో రాణిస్తున్న యువ తార. వైజాగ్‌లో పుట్టి పెరిగిన ఈ అందాల భామ సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో సందడి చేస్తున్నది.



## ఘాటు అందాలతో రాయ్ లక్ష్మీ..

## లేటెస్ట్ ఫోటోలు ట్రెండింగ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27: దక్షిణాదిలోని సీనియర్ హీరోయిన్లలో ఒకరైన రాయ్ లక్ష్మీ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో కేక పెట్టిస్తున్నది. తాజాగా వదిలిన ఫోటోషూట్ హాట్ టాపిక్‌గా మారింది..

# రివ్యూ: 'కల్కి 2898 ఏడీ'.. ప్రభాస సైన్స్ ఫిక్షన మూవీ ఎలా ఉంది?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27: కల్కి 2898 %ూాణ% రివ్యూబీ చిత్రం: కల్కి 2898 ఏడీబీ నటీనటులు: ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, శోభన, స్వాస్థ ఛటర్జీ, పశుపతి, కీర్తి సురేశ్ (వాయిస్‌ఓవర్), విజయ్ దేవరకొండ, మృణాళ్‌కూర్సల్‌బీ సంగీతం: సంతోష్ నారాయణన్‌బీ ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరావుబీ సినిమాటోగ్రఫీ: జోర్డే స్టోవిల్కోవిచ్‌బీ సంభాషణలు: సాయి మాధవ్ బుర్రాబీ నిర్మాత: సి.అశ్వనీదత్‌బీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నాగ్ అశ్విన్‌బీ విడుదల తేదీ: 27-06-2024

'బాహుబలి' చిత్రాల తర్వాత ప్రభాస్ పూర్తిగా పాన్ ఇండియా హీరో అయిపోయారు. అందుకు తగినట్లే ఆయన ఎంచుకునే కథలు ఉంటున్నాయి. ఇక 'మహానటి' జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేశారు నాగ్ అశ్విన్. వీరిద్దరి (ప్రభాస్ మరియు నాగ్ అశ్విన్) కాంబినేషన్‌లో సినిమా అంటే అంచనాలు భారీగానే ఉంటాయి. అందుకు తగినట్లుగానే ఓ పాన్ వరల్డ్ సబ్జెక్ట్‌ను ఎంచుకుని పురాణాలను ముడిపెడుతూ 'కల్కి 2898 ఏడీ' (కల్కి సినిమా)తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. భారీ బడ్జెట్, (కల్కి 2898 %ూాణ% బడ్జెట్) నాలుగేళ్ల నిర్మాణం, అమితాబ్, కమల్ వంటి అగ్ర తారాగణం నటించడంతో యావత్ భారతీయ సినీ పరిశ్రమ దృష్టిని ఆకర్షించింది. మరి అంచనాలను ఈ చిత్రం అందుకుందా? ప్రభాస్ ఖాతాలో హిట్ పడిందా? వెండితెరపై నాగ్ అశ్విన్‌చేసిన మేజిక్ ఏంటి?

కథేంటంటే (కల్కి కథ): కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిలను కొనుగోలు చేసి వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరం సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతారు. అలా సుమతి (దీపికా పదుకొనే) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమ'తి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె (కల్కి తెలుగు సినిమా) లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

ఎలా ఉందంటే: హాలీవుడ్ చిత్రాలు చూస్తున్నప్పుడు మనం ఇలాంటి సినిమాలు తీయలేమా? ఇలా ప్రపంచం ఉంటుంది కూర్చోబెట్టి మన కథలు చెప్పలేమా?అనే ప్రశ్నలు తలెత్తుతూ. ఆ ప్రయత్నాన్ని విజయవంతంగా మనదైన కథతో చేసి చూపించారు దర్శకుడు నాగ్ అశ్విన్ (దర్శకుడు నాగ్ అశ్విన్). కళ్లు చెదిరే విజువల్స్, లీనం చేసే కథ, బలమైన పాత్రలతో మన రేపటి సినిమా కోసం బాటలు వేశాడు. హాలీవుడ్ సినిమాల స్ఫూర్తితో కూడిన పాత్రలు, కల్పిత ప్రపంచాలు ఈ సినిమాలో కనిపించినప్పటికీ, వాటికి మన పురాణాల్ని మేళవిస్తూ కథ చెప్పిన తీరు అబ్బుర పరుస్తుంది.

కురుక్షేత్ర సంగ్రామం సన్నివేశాలతో సినిమా ప్రారంభమవుతుంది. కథా ప్ర పంచాన్ని, పాత్రల్ని పరిచయం చేస్తూ మెల్లగా అసలు కథలోకి తీసుకెళు తుంది. ప్రభాస్ కూడా ఆలస్యంగానే తెరపైకొస్తాడు. నీటి జాడ లేని భవిష్యత్తు కాశీ నగరం, ఆక్సిజన్ కోసం, ఆహారం కోసం తల్లడిల్లే ప్రజలు, కాంప్లెక్స్ దురాగతాలు కథలో లీనం చేస్తున్నారు. పాన్ ఇండియా (పాన్ ఇండియా) ట్రెండ్ మొదలయ్యాక అడుగడుగునా హీరోల ఎలివేషన్ సన్నివేశాల్ని చూపిస్తూ సగం సినిమాని నడిపిస్తుంటారు దర్శకులు. (కల్కి రివ్యూ తెలుగు) కానీ, నాగ్ అశ్విన్ ఇందులో హీరోయిజం కంటే కూడా, కథకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ సన్నివేశాలను మలచడం విశేషం. కథలోని మూడు ప్రపంచాలు వేటికదే కాకుండా ఉండేలా ఆవిష్కరించిన తీరు కట్టి పడేస్తుంది. ప్రథమార్ధంలో అక్కడక్కడా సన్నివేశాల్లో కొంత వేగం తగ్గినట్లు అనిపించినా ప్రభాస్, అమితాబ్ బచ్చన్ ( అమితాబ్ బచ్చన్ ) మధ్య సన్నివేశాలు మొదలైనప్పటి నుంచి తర్వాత ఏం జరుగుతుందనే ఉత్సకత మొదలవుతుంది. చిన్న పిల్లలు సైతం ఇష్టపడేలా ప్రభాస్ పాత్ర కామిక్ టచ్‌తో సాగుతుంది.

### ఎవరీ అశ్వత్థామ.. కృష్ణుడు అతడికి ఇచ్చిన శాపం ఏంటి?

ప్రభాస్ చేసే తొలి ఫైట్, కాంప్లెక్స్‌లో దిశా పటానీతో కలిసి చేసే సందడి, విరామానికి ముందు వచ్చే సన్నివేశాలు ప్రథమార్ధానికి హైలైట్. ద్వితీయార్ధంలోనూ అమితాబ్, ప్రభాస్ మధ్య సన్నివేశాలు, సుమతి పాత్రతో ముడిపడిన కథ కీలకం. పతాక స'న్నివేశాలు సినిమాని మరో స్థాయిలో నిలబెట్టాయి. భారతీయ పురాణాల్లోని సూపర్‌హీరోలు ఎలా ఉంటారో మచ్చుకు కొంచెం చాటేలా ఉంటాయి ఆ సన్నివేశాలు. రెండో భాగం సినిమా కథ భైరవ %ఎం% యాస్కిన్‌తో ఉంటుందనే సంకేతాలతో తొలి భాగం కథ ముగుస్తుంది. ప్రభాస్ ( ప్రభాస్ ) పాత్రకు సంబంధించి క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ అభిమానులతో విజిల్స్ వేయించడం ఖాయం. భవిష్యత్తు కాశీకీ, కాంప్లెక్స్‌కీ మధ్య కొన్ని సన్నివేశాలు లాజిక్‌కి దూరంగా ఉన్నా, వెండితెరపై ఓ కొత్త ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించడంలో దర్శకనిర్మతలు, సాంకేతిక బృందం విజయవంతమైంది. భారతీయ సినిమాని మరో మెట్టు ఎక్కించిన సినిమాగా ఇది నిలుస్తుంది.

ఎవరెలా చేశారంటే: ప్రభాస్ (నటుడు ప్రభాస్) తన కటౌట్‌కి తగ్గ పాత్రలో ఒదిగిపోయారు. కథే ప్రధానంగా సాగే సినిమా కావటంతో ప్రభాస్‌తో పాటు ఇతర పాత్రలూ బలంగా కనిపిస్తాయి. కొన్నిసార్లు కథంతా అమితాబ్ బచ్చన్, దీపికా పదుకునే చుట్టూనే సాగుతున్నట్టు అనిపిస్తుంది. అమితాబ్ బచ్చన్ ఇమేజ్, ఆయన నటన ఈ సినిమా (కల్కి ప్రభాస్ మూవీ)కి బాగా ఉపయోగ పడింది. ఈ వయసులోనూ ఆయన పోరాట ఘట్టాలు చేసిన తీరు ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంది. (కల్కి 2898 మూవీ రివ్యూ) బాహుబలి ప్రభాస్ కటౌట్‌కి దీటుగా కనిపించే పాత్రలో మరొకరిని ఊహించలేని విధంగా అమితాబ్ బచ్చన్ నటించారు. డీ గ్లామరస్‌గానే అయినా దీపికా పదుకొనె ( దీపికా పదుకొనే ) బలమైన పాత్రలో కనిపిస్తుంది. దిశా పటానీ పాత్ర అలా మెరిసి, ఇలా మాయమైపోతుంది. శోభన, అన్నాబెన్, పశుపతి, మానస్ పాత్రలో స్వాస్థ ఛటర్జీ తదితరులు పోషించిన పాత్రల పరిధి తక్కువే అయినా ప్రభావం చూపించారు. బ్రహ్మానందం, ప్రభాస్‌తో కలిసి కొన్ని నవ్వులు పంచారు.

సుప్రీమ్ యాస్కిన్‌గా విలన్ పాత్రలో కమల్‌హాసన్ (కమల్ హసన్) కనిపిస్తారు. ఆయన గెటప్ భయపెట్టేలా ఉంటుంది. ఇందులో ఆ పాత్ర పరిధి తక్కువే అయినా, పరిచయం చేసిన తీరు, మంచితనం ఎలా మారుతుందో చెప్పే కొన్ని మాటలు ఆలోచింప జేస్తాయి. రెండో భాగంలో భూకంపమే అని సంకేతాలిచ్చారు. మరో మూడు గంటలు నిడివి (కల్కి మూవీ టైమ్ డ్యూరేషన్) ఉన్నా సినిమా అలా సాగిపోతూ ఉండటానికి కారణం అతిథి పాత్రలు. అవి కనిపించిన ప్రతిసారీ థియేటర్‌లో ఓ జోష్ వస్తుంది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన పేర్లు రామ్‌గోపాల్ వర్మ, రాజమౌళి, విజయ్ దేవరకొండ, మృణాళ్ ఠాకూర్, దుల్కర్ సల్మాన్ వంటి పాత్రలు కథానుసారం ప్రవేశపెట్టిన తీరు అలరిస్తుంది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838